విశాలాంధ్ర కృష్ణా జిల్లా

సంస్కృతం మూడోపోస్టు భర్తీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం కూచిపూడిలోని శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్ లో ఖాళీగానున్న గ్రేడ్ వన్ సంస్కృత ఉపాధ్యాయుని మూడో పోస్టు శనివారం భర్తీ చేశారు. అదే సమయంలో డిప్యూ టేషన్‌పై కైకలూరు హైస్కూల్లో చేరటానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిలీవ్ చేయటం గమనార్హం. ఏలూరు జిల్లా కైకలూరు జిల్లా పరిషత్ సంస్కృత పాఠశాల ఉపాధ్యాయురాలు బి దుర్గా దీప్తిని బదిలీపై నియమించడంతో ఆమె కూచిపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్ఎస్ సాయికుమార్ వద్ద జాయిన్ అయ్యారు. అదే సమయంలో వర్క్ అడ్జస్మెంట్ (డిప్యుటేషన్)లో భాగంగా ఆమెను తిరిగి కైకలూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చేరేందుకు ఉత్తర్వులు రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రిలీవ్ ఆర్డర్ అందజేశారు.

ఎంపీఏ విద్యార్థులకు సెకండ్ సెమిస్టర్

విశాలాంధ్ర-కూచిపూడి: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠంలో శనివారం ఎంపీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండో సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు 11 మంది విద్యార్థులకు 10 మంది హాజరైనారు. పరీక్షా అధికారిగా నాట్యాచార్య డాక్టర్ కాజ వెంకట సుబ్రహ్మణ్యం (గుంటూరు) వ్యవహరించగా కళా పీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి పర్యవేక్షించారు. ఈ విద్యార్థులకు నట్వాంగంపై డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, గాత్రంపై డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని, మృదంగంపై పసుమర్తి హరినాథ శాస్త్రి సహకరించారు. తొలుత విద్యార్థిని విద్యార్థులు నాట్యానికి మూలపురుషులైన శ్రీ సిద్ధేంద్రయోగికి నాట్య నీరాజనాలను అర్పించారు.

వైసీపీ ఖాతాలో బంటుమిల్లి 4వ వార్డు

విశాలాంధ్ర-బంటుమిల్లి: బంటుమిల్లి గ్రామపంచాయితీ 4వ వార్డుకు జరిగిన ఎన్నికలో వైసీపీ బలపరచిన గొల్ల సృజని 111 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి గుత్తికొండ కిషోర్ తెలిపారు. 4వ వార్డులో మొత్తం 342 ఓట్లు ఉండగా శనివారం నిర్వహించిన పోలింగులో 307 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. 144 మంది పురుషులు, 163 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. అందులో వైసీపీ బలపరచిన అభ్యర్థిని గొల్ల సృజనికి 207 ఓట్లు, టీడీపీ బలపరచిన అభ్యర్థిని బేతపూడి మంజులకు 96 ఓట్లు, చెల్లని ఓట్లు నాలుగు వచ్చినట్లు తెలిపారు. అత్యధిక మెజారిటీతో గెలుపొందిన గొల్ల సృజనికి ఎన్నికల అధికారి కిషోర్ నియామకపత్రాన్ని అందజేశారు. తనగెలుపుకు ముఖ్య కారకులైన వైసీపీ నేతలు స్నానం సతీష్, స్నానం మహేష్, బంటుమిల్లి గ్రామసర్పంచి స్నానం కృష్ణవేణీలకు, 4వ వార్డు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికను ఎంపీడీఓ జే స్వర్ణభారతి, తహశీల్దారు ఎం సత్యనారాయణ, ఈఓపీఆర్డీ దాసరి శ్రీనివాసరావు, అడబాల సుబ్బారావు, ఎస్ఐ పైడిబాబు పర్యవేక్షించి, ఎన్నిక నిర్వహించారు.

ఫొటోగ్రాఫర్లకు సత్కారం

విశాలాంధ్ర-కూచిపూడి: కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయంలో శనివారం నిర్వహించిన "అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్స్ డే' వేడుకల్లో భాగంగా సీనియర్ ఫొటోగ్రాఫర్లను సత్కరించారు. బ్లాక్ అండ్ వైట్ ఫొటోగ్రఫీలో దశాబ్దాల పాటు కొనసాగిన నిన్నటి తరం సీనియర్ ఫొటోగ్రాఫర్లు పి శంకరరావు(యద్దనపూడి), కావూరి పూర్ణచంద్ర శర్మ (కూచిపూడి), మురారి సత్యనారాయణ రావు (పెదపూడి) లను శాలువాలతో, పూలదండలతో, జ్ఞాపికలతోసన్మానించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లుగా కొనసాగిన వారు తమ గతఅనుభవాలను సమావేశంలో వెల్లడించారు. కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కె. రామాంజనేయులు, వి. రవిబాబు, పి.ఆర్.ఓ పాగోలు రమేష్ బాబు, డైరెక్టర్లు బెల్లంకొండ వెంకటేశ్వరరావు, కోనేరు మంజునాథ్, సభ్యులు కొండవీటి అమర బాలేశ్వరరావు, శ్రీకాకుళం శ్రీనివాసరావు, వైద్యాలయం ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్ పాల్గొన్నారు. కాగా కావూరి పూర్ణచంద్ర శర్మ (కళాక్షేత్రంనాటి ఫోటోగ్రాఫర్)ను శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ఆధ్వర్యంలో కళాపీఠం ఎంపీఏ విద్యార్థులు సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు వెంకటేశ్వర ఫణి కుమార్ పాల్గొన్నారు.

అలినఖీపాలెంలో వైసీపీ మద్దతుదారు గెలుపు

విశాలాంధ్ర-పమిడిముక్కల: అలినఖీపాలెంలో ఆరో వార్డు ఎన్నికలలో వైసీపీ మద్దతురాలు శాబనా జహ ప్రత్యర్థి అభ్యర్థి పై 11ఓట్లు మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి సుధాకర్ తెలిపారు. శనివారం జరిగిన పోలింగ్‌లో మొత్తం ఓట్లు 153కి 140 పోలింగ్ కాగా 11ఓట్ల మెజారిటీతో శాబనా జహ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి రమణ, ఎస్ఐ సత్యనారాయణ పర్యవేక్షించారు.

ఓటరు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ&పీజీ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇండక్షన్ ప్రోగ్రాం, ఓటరు నమోదు అవగాహన సదస్సు కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ ఎం సుందర్రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కృష్ణాజిల్లా డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన విద్యార్థిని విద్యార్థులు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు మార్పులు చేర్పులు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపల్ కేర్ మంజుల, కోఆర్డినేటర్, సిప్ కోఆర్డినేటర్ డాక్టర్ కే వసుధ, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలవరంలో టీడీపీ మద్దతుదారు గెలుపు

విశాలాంధ్ర-గూడూరు: పెడన నియోజవర్గం, గూడూరు మండలం పోలవరం గ్రామ పంచాయతీ 11 వార్డుకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థి వీరంకి నాగమణి 41ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తన గెలుపునకు సహకరించిన గ్రామ ప్రజలకు, మండల నాయకులకు, నియోజకవర్గ ఇన్‌చార్జి కాగిత కృష్ణప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

25న చల్లపల్లి బహిరంగ సభ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-చల్లపల్లి: రాష్ట్రాన్ని రక్షించండి... దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ తలపెట్టిన ప్రచార జాత-బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు. శనివారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో బస్సుయాత్ర వాల్ పోస్టర్లు పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ సారధ్యంలో చేపట్టి రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర ఆగస్టు 17న విశాఖపట్నం నుంచి ప్రారంభమైన సెప్టెంబరు 8వ తేదిన తిరుపతిలో బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. ఈ నెల 25 వ తేదీన జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. అదే రోజు సాయంత్రం చల్లపల్లిలో బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. మాజేరు నుండి వందలాది బైకులతో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలకటం జరుగుతుందన్నారు. సాయంత్రం చల్లపల్లి లో భారీ బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. ఈ బైక్ ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 9 సంవత్సరాలుగా, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లుగా ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇవ్వ లేదన్నారు. రాజధానిగా అమరావతిని కొనసాగిస్తామని ఎన్నికల ముందు చెప్పిన సీఎం జగన్ తరువాత మాట మార్చారని విమ ర్శించారు. మోదీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరిస్తామంటే సీఎం నోరుమెదపటం లేదన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరానికి కేంద్రం నిధులు ఇవ్వటం లేదన్నారు. నిర్వాసితులను నట్టేట ముంచు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నారని సీఎం జగన్మోహన్రెడ్డి కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించటం లేదని నిలదీశారు. యువతకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామి ఇచ్చి యువతను మోసం చేశారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను బస్సు యాత్ర ద్వారా ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సిపిఐ సీనియర్ నాయకులు పరుచూరి శ్రీనివాసరావు,కోదాటి నాగయ్య, మాలెంపాటి కోటేశ్వరరావు, కొల్లూరి శ్రీధర్, కోడె రాధా, లంకా నాగమల్లి, పెనుమత్స రాజారత్నం సిద్ధ బత్తుల వాసు,మహిళా సమాఖ్య నాయకురాళు కంతంనేని జోత్స్న, కంచర్ల ప్రభు కుమారి పాల్గొన్నారు.

వైసీపీ ఖాతాలో కొంగచర్ల

విశాలాంధ్ర-పెడన: కృష్ణాజిల్లా, పెడన మండలం, కొంగంచర్ల ఉపఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా ప్రకటించిన లోయ ఊహ 22 ఓట్ల ఆధిక్యతతో విజ యం సాధించారు. ఉప ఎన్నికలో మొత్తం 437 ఓట్లు పోలవ్వగా వైసీపీ అభ్యర్థి మంచం గుర్తుపై లోయ ఊహకి 225 ఓట్లు, టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా పుట్టి శ్యామల కత్తెర గుర్తుపై 203 ఓట్లు పోలవ్వగా, నోటాలో 4 ఓట్లు, ఇన్వాల్డ్‌లో 5 ఓట్లు పోలయ్యాయి. వైసీపీ అభ్యర్థికి మొత్తం 225 ఓట్లు పోల్ అవడంతో లోయ ఊహ 22 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. వైసీపీ సర్పంచ్ అభ్యర్థి లోయ ఊహ విజయం సాధించడంతో మండలంలో వైసీపీ నేతలు గరికపాటి రామానాయుడు, రాజులపాటి అచ్యుతరావు, కొండవీటి నాగబాబు, సాంబ శివరావు, దావుబైరవలింగం, రౌతుల ప్రసాద్, పూలమాలలతో ఆమెను ఘనంగా సత్కరించారు.

వీఏఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కూచిపూడి: సచివాలయాల గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కూచిపూడిలోని మొవ్వ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడీఏ సూరపనేని శ్యామలకు శనివారం వినతిపత్రం అందజేశారు. మొవ్వ మండలంలోని 16 సచివాలయాల వీఏఏలు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరై నిరసన తెలియపరిచారు. ఈ సందర్భంగా గ్రామ వ్యవసాయ సహాయకులు మాట్లాడుతూ ఈ.. క్రాప్ బుకింగ్ (పంట నమోదు)ను గతంలోఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం నూతనంగా జియో.. కోఆర్డినేట్స్ అనే కొత్త విధానం ప్రభుత్వం వీఆర్వో, వీఏఏలు కలిసి పంట నమోదుచేయాలని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతంపంట నమోదు కార్యక్రమం జరుగుతున్న తరుణంలో క్షేత్రస్థాయిలో ఈ విధానం అమలులో ఇబ్బందులు పడాల్సి వస్తుందనిస్పష్టం చేశారు. అలాగే మాగాణి పొలాలలో పంట నమోదు చేసే క్రమంలో సరిగా ఉండని గట్లపై, దట్టంగా పెరిగిన గడ్డితో ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అలాగే ఆ సమయంలో పొలాల్లో విష జంతువులు అధికంగా ఉంటాయని దీనితో క్షేత్ర స్థాయిలో భయపడుతూ పంట నమోదు కార్యక్రమం చేయాల్సి ఉంటుందని వాపోయారు. నూతన విధానంలో విధానాలలో సర్వేనెంబర్ కు సర్వేనెంబర్ కు మధ్య నున్న 50 మీటర్లదూరాన్ని 250 నుంచి 500 మీటర్ల వరకు పెంచాలని కోరారు. అలాగే మూడువేల సర్వీస్ పూర్తి చేసుకున్న దృష్ట్యా సర్వీసు నిబంధనలను అనుసరించి పదోన్నతులు కల్పించాలని వినతి పత్రంలో కోరారు. అదేవిధంగా నూతన విధానంతో పంట నమోదులోసంభవించే పలు ఇబ్బందులను వివరిస్తూ పాత విధానాన్ని కొనసాగించడానికి అనుమతినివ్వాలని వారంతా కోరారు.

డీఈఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

విశాలాంధ్ర-మచిలీపట్నం: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక డీఈఓ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ టి యు ఆర్థిక కార్యదర్శి ఎం.వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బదిలీలు జరిగి 3 నెలలు కాకుండానే మరలా ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేయడం పట్ల రాష్ట్ర ఫ్యాప్టో తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, పని సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2023 జూన్ నెలలో బదిలీలు, రేషనలైజేషన్, ప్రమోషన్స్ రాష్ట్ర విద్యాశాఖ నిర్వహించి యున్నారు. బదిలీలలో బదిలీ అయిన 10వేలమందిపైగా ఉపాధ్యాయులకు 3 నెలలు కావస్తున్నా జీతాలు అంత లేదని ఆయన తెలిపారు. బదిలీలలో రిలీవర్ రాలేదని, సుమారు 1000మంది ఉపాధ్యాయులు ఇప్పటికీ రిలీవ్ కాకుండా అదే పాఠశాలలో కొన సాగుతున్నారని, ప్రస్తుతం వీరిని రిలీవ్ చేసినా మరల అదే పాఠశాలలో విధులు నిర్వహించాలని ఉత్తర్వులు ఇవ్వటాన్ని ఆయన తీవ్రంగా ప్రతిఘటించారు.అలాగే బదిలీలలో సాంకేతిక సమస్యలు వల్ల కొద్దిమంది ఉపాధ్యాయులు ఇప్పటికీ పాఠశాలలో చేరకుండా ఇబ్బంది పడుతున్నారనీ,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ బి. లంకేశ్, సెక్రటరీ జనరల్ డి. అశోక్ కుమార్, ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ బి. కనకా రావు, ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ పీకా ఇమ్మానుయేల్, ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఈ వి రామారావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే ఏ ఉమా మహేశ్వర రావు, మండవ శ్రీనివాస్, కె మాధవ రావు, కె. ప్రసాద్, వి. శివరామ కృష్ణ, సుబ్రహ్మణ్యం, ఐ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవడమే విజ్ఞానం

విశాలాంధ్ర-పెనమలూరు: సమాజ అభివృద్ధికి తోడ్పడే సాంకేతికతను అందిపుచ్చుకోవడమే విజ్ఞానమని వి.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్&ఇంజనీరింగ్ విభాగాధిపతి డి. రాజేశ్వరరావు అన్నారు. సిద్ధార్థ అకాడమీ వారి కానూరులోని కెసిపి సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్లో శనివారం "విజ్ఞానశాస్త్ర ప్రదర్శన" అద్భుతంగా నిర్వహించారు. ఈ వార్షిక విజ్ఞాన ప్రదర్శనకు వి.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగాధిపతి డి. రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ జీవితంలోని ప్రతి అంశంలో సైన్సు సర్వవ్యాపి మరియు శక్తివంతమైనదన్నారు. సమాజంలో మనం చూసే ప్రతిదీ అనువర్తిత విజ్ఞానశాస్త్ర మరియు సాంకేతికతల ఫలితమేనని, విశ్వంలోని రహస్యాలకు సమాధానం ఇవ్వడానికి సైన్స్ దోహదపడుతుందన్నారు. విజ్ఞాన శాస్త్ర విశిష్టతను తెలిపే నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి. వైస్ ప్రిన్సిపల్ సాయికృష్ణ, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగన్‌కు రైతుల శాపం: కుమారరాజా

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రంలో రైతులు పడే ఇబ్బందులకు కన్నీటి పర్యంతం మవుతున్నారని అవన్నీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కి శాపాలేనని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా అన్నారు.శనివారం మర్రివాడ పరిధిలోని చంద్రయ్య డ్రైవిన్, ముదునూరు డ్రైన్లు నిండా గుర్రపు డెక్క తూటుకాడ అల్లుకుని కాలువలు పూడిపోవడంతో రైతులు స్వచ్ఛందంగా తామే పూడిక తీసుకుంటా మనడంతో జెసిబి అందజేశామని దీనివలన 1700 ఎకరాల్లో పైరు కి గండం తప్పిందని ప్రస్తుతం రైతులు ముఖాల్లో ఆనందం వ్యక్తమవుతోందని వర్ల అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు డ్రైయిన్ల లలో పేరుకు పోయిన గుర్రపు డెక్క తూటుకాడ తో రైతులు ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే కైలే కి పట్టించుకుని తీరిక లేదని విమర్శించారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో నైనా రైతులకు ఏ సమయంలో అయినా తెలుగు దేశం పార్టీ అందుబాటులో ఉండి ఎలాంటి సహాయానికైనా వెనుకాడదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దిగిపోతేగాని రైతులు బాగుపడే పరిస్థితి లేదని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంపుగడల ఫ్రాన్సిస్ తెదేపా నాయకులు యార్లగడ్డ వీరభద్ర రావు వై.సత్యనారాయణ గుండే రమేష్ మట్టా రంగారావు జి.చిన కోటేశ్వరరావు కె.సతీష్ కె.రాజేంద్ర ప్రసాద్ బి.శ్రీను డి.వీరాంజనీయులు తాత నాగయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో జిల్లా లెవల్ కన్సల్టేషన్

విశాలాంధ్ర-మచిలీపట్నం: హైకోర్టు, ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబడిన జువెనైల్ జస్టిస్ కమిటీ యొక్క ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో, శనివారం జిల్లా లెవెల్ కన్సల్టేషన్ నిర్వహించడమైనది. జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సాంక పాల్గొని, జువెనైల్ జస్టిస్ కమిటీ వారు ఇచ్చిన ఆదేశాల గుర్తించి వివరించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదరి కె.వి రామకృష్ణయ్య , పోలీస్ అధికారులు, సంబంధిత గవర్నమెంటు అధికారులు అందరూ పాల్గొని బాలలకు సంబంధించిన వివిధ అంశాలు అనగా బాలలు నేరాలు చేయకుండా నిర్బంధానికి ఏవిధంగా అరికట్టాలి, ప్రత్యామ్నాయాలు పునరావాసం, పునరుద్ధరణ పద్ధతులు, పిల్లల స్నేహపూర్వక విధానాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ ఎన్. రాజశేఖర్, అడిషనల్ డిసిపి వెంకటరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యువతరమే రాష్ట్రానికి వెన్నెముక

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండల టీడీపీ కార్యాలయం వద్ద శనివారం ఉమ్మడి కృష్ణాజిల్లాలోకి అడుగు పెడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు నందిగామ నియోజకవర్గం నుంచి బయలుదేరిన యువతకు, టీడీపీ శ్రేణుల ఆటోలకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జెండా ఊపి ప్రారంభించారు. ప్రతిపక్షంలో రాష్ట్ర ప్రజానీకానికి ముద్దులు, అధికారంలోకి రాగానే అందరిని గుద్దులు గుద్దిన వ్యక్తి జగన్ అన్నారు. జాబ్ లెస్ క్యాలెండర్ తో యువతను నట్టేట ముంచిన నవ మోసాల మోసకారి జగన్ అనీ, పరిశ్రమలు లేవు, ఉపాధి లేదు పొరుగు రాష్ట్రాలకు తరలి వెళ్తున్న యువత యువగళం ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజా స్వరం అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కోగంటి బాబు, అన్నదాత కృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

38 ఓట్ల ఆధిక్యంతో వైసీపీ అభ్యర్థి గెలుపు

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని పెద్ద మోదుగుపల్లి గ్రామంలో గతంలో ఉన్న సర్పంచి చనిపోయిన విషయం తెలిసినదే. శనివారం గ్రామంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. టీడీపీ అభ్యర్థిపై వైసీపీ అభ్యర్థి కళ్యాణం విజయలక్ష్మి 38 ఓట్ల అధిక్యంతో గెలుపును కైవసం చేసుకున్నారు గ్రామంలో మొత్తం ఓట్లు 865 ఉండగా పోలైన ఓట్లు 798 వైసీపీ కి పోలైన ఓట్లు417గాను తెదేపాకు పోలైన ఓట్లు379, మరియు నోటా2 ఓట్లు, మొత్తం 798 పోల్ అయినట్లుగా అధికారులు తెలిపారు. పటిష్టమైన భద్రత బలగాలతో పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తు నిర్వహించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు సజావుగా సాగాయి

మళ్లీ వైసీపీకే పట్టం కట్టిన దాచవరం ప్రజలు

విశాలాంధ్ర-వీరులపాడు: నాలుగు రోజులుగా రసవత్తరంగా సాగుతున్న దాచవరం సర్పంచ్ ఉప ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసాయి. 92.8% ఓట్లు పోలవగా ఈ ఎన్నికలో వైసీపీ అభ్యర్థి గద్దె వెంకటేశ్వర్లు 29 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జరిగిన ముక్కోణం పోటీలో వైసీపీ అభ్యర్థి 329 ఓట్లు సాధించగా, టీడీపీ అభ్యర్థి 300 ఓట్లు, జనసేన అభ్యర్థి 2 ఓట్లు సాధించగా 6 ఓట్లు చెల్లనివిగా నమోదు అయ్యాయి. గత సర్పంచ్ ఎన్నికలలో 80 ఓట్ల మెజార్టీతో వైసీపీ గెలుపొందినది, కానీ ఇప్పుడు 29 ఓట్ల మెజారిటీకే పరిమితమవ్వటం గమనార్హం. కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థి గద్దె వెంకటేశ్వర్లుకు రిటర్నింగ్ అధికారి మల్లెల ఝాన్సీ రాణి నియామక పత్రాన్ని అందజేశారు. జమ్మవరం గ్రామం 8వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి ఇదుపులపాటి కటాక్షం 12 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ఉత్తమ గ్రంథాలయ అధికారిగా అల్లూరి

విశాలాంధ్ర-కంచికచర్ల: వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ చేతుల మీదుగా ఉత్తమ లైబ్రేరియన్ అవార్డ్ తీసుకొన్న కంచికచర్ల, గ్రేడ్-2 గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు. ఈ అవార్డ్‌ను శనివారం కలెక్టర్ చాంబర్‌లో స్వీకరించారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని పెనుగొలను గ్రామంలో శనివారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో "ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం"ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా కమిటీ సభ్యులు ఫోటోగ్రాఫర్లు అగు ఎం. సీతారాములు,డి నాగ బ్రహ్మాచారి, పి. ప్రభాకర్ లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఎంఈఓ.వి.శేషి రెడ్డి, ఆర్, జగన్నాథం,వి. యజ్ఞకృష్ణ, ఇ. రామారావు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-నందిగామ: ఉమ్మడి కృష్ణా జిల్లాలోకి అడుగుపెడుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు శనివారం నందిగామ మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు, కేశినేని ఫౌండేషన్ చైర్మన్ కేశినేని శివనాద్ (చిన్ని) యువతరం.రాష్ట్రానికి వెన్నుముక పిలుపుపై ఏటి పట్టు గ్రామాల నాయకులు సీనియర్ మహిళా నాయకురాలుమన్నే కళావతి మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు లు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలతో కలిసి బస్సులపై పాదయాత్రకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు,పాదయాత్రకు తరలి వెళుతున్న నందిగామ మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు.

గత స్మృతులను తెలిపేది ఫొటోగ్రఫీ మాత్రమే

విశాలాంధ్ర-పమిడిముక్కల: వర్తమానంలోని అంశాలను భవిష్యత్ తరాలకు అందించేది ఫోటోగ్రఫీ మాత్రమేనని, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఈరోజుల్లో క్లిక్.. క్లిక్ మనిపిస్తున్నారని ఉయ్యూరు రోటరీ అధ్యక్షులు సీహెచ్‌టీ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తాడంకిలో ఫోటోగ్రాఫర్ తోట రాంబాబుని ఘనంగా సన్మానించారు. సంపత్ కుమార్ ఆర్.సుబ్రమణ్యం పులి శ్రీనివాస రావు యం.ప్రసాద్ రెడ్డి ఎన్. అమర్నాథ్ సభ్యులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలో గర్భవతులు ప్రతి ఒక్కరిని నమోదు చేసుకుని, వారికి అవసరమైన వైద్య పరీక్షలు స్కానింగ్ పరీక్షలు చేయించుకునే విధంగా పర్యవేక్షిస్తున్నట్లు, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి అన్నారు. శనివారం డీఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో జిల్లాస్థాయి పిసి పి ఎన్ డి టి కమిటీ సమావేశం డియం అండ్ హెచ్ ఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ కేంద్రాల కొత్త రిజిస్ట్రేషన్ల కోసం 3 దరఖాస్తులు, రెన్యువల్స్ 4 దరఖాస్తులు, మోడిఫికేషన్స్ 2 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించి, కమిటీ ఆమోదం కోసం సమర్పించినట్లు, కమిటీ ఆమోదించిందని డీఎం అండ్ హెచ్వో తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు మా నోటీసుకు రాలేదని, స్కానింగ్ కేంద్రాలను తరచూ ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తున్నట్లు, నిబంధనల ప్రకారం స్కానింగ్ కేంద్రాలు ఎఫ్ ఫారంలో నియమిత కాల నివేదికలు సమర్పించేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో స్త్రీల లింగ నిష్పత్తి 947 గా ఉందని, ఇది రాష్ట్ర సరాసరి కంటే మెరుగ్గా ఉందన్నారు. జిల్లాలో ముఖ్యంగా నాగాయలంక అవనిగడ్డ మండలాల్లో ఆడపిల్లల శాతం కాస్త తక్కువగా ఉందని అన్నారు. ఆడపిల్లల నిష్పత్తి పెంపు చేయుటకు గాను ప్రతి డెలివరీని ట్రాక్ చేస్తున్నట్లు తెలిపారు. గర్భవతులు స్కానింగ్ పరీక్షలు ఎక్కడ చేయించారో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వివరాలు సేకరించి రిపోర్ట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 20 వారాలు తరువాత అబార్షన్స్ అయిన కేసుల గురించి కూడా ఆరా తీసి, అందుకు కారణాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

మిత్ర మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ & త్రిఫ్ట్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

Reg.No.AMC/KNA/DCO/2019/224.

ప్రధాన కార్యాలయం, 2-109, శ్రీనగర్‌కాలనీ, గన్నవరం కృష్ణాజిల్లా, పిన్-521101.

సభ్యులకు నోటీసు

సొసైటీ సభ్యుల వార్షిక సర్వసభ్య సమావేశం క్రింది వ్యాపారాన్ని లావా దేవీలు చేయటానికి పై చిరునామా లోని సొసైటీ యొక్క రీజిస్టర్డ్ ఆఫీసులో 2023 సెప్టెంబర్ **16న శనివారం మధ్యాహ్నం.3-00గంటలకు** నిర్వహించబడుతుందని ఈ విధంగా తెలియజేయుచున్నాము.

సాధారణ వ్యాపారం

1. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సిపారుసు ప్రకారం సొసైటీ యొక్క సంబంధిత సెక్షన్లు/బైలాస్ మరియు ఇతర వర్తించే నిబంధనల ప్రకారం, సొసైటీ యొక్క ఆడిట్ చేయబడిన 2022-23 వార్షిక ఫైనాన్సియల్ స్టేటమెంట్ లను పరిగణలోకి తీసుకొని స్వీకరించాలనే ప్రతిపాదనను బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చే సిఫార్సు చేయబడినది దీని ద్వారా ఆమోదించడం. 2 . చట్టబద్ధమైన ఆడిటర్ల నియామకాన్ని పరిగణలోకి తీసుకోనడం మరియు 2023-24 సంవత్సరానికి వారి పారితోషికాన్ని నిర్ణయించడం. 3. 2023-24 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ఆమోదించు విషయం. 4. అధ్యక్షుల వారి అనుమతితో ఏదైనా ఇతర విషయం ఉంచబడుతుంది.

గన్నవరం.
18-08-2023

జాస్తి కిషోర్
సెక్రటరీ

సీపీఐ బస్సు యాత్రపై విస్తృత ప్రచారం

ముదిరాజ్‌పేట

మూలపాడు

మైలవరం

రాఘవపురం

రంగాపురం

రెడ్డికుంట

సాయన్నపాలెం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: దేశాన్ని కాపాడుకుందాం రాష్ట్రాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ నాయకత్వాన ఈనెల 17న విశాఖపట్నం నుంచి బయలుదేరిన సీపీఐ రాజకీయ ప్రచార బస్సు యాత్ర ఈనెల 24న ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెంలో ప్రవేశించి ఇక్కడ బహిరంగ సభలో పాల్గొని తదనంతరం మైలవరం జి.కొండూరు ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి మీదుగా రోడ్ షోలు జరుపుకుంటూ సాయంత్రానికి విజయవాడ నగరానికి చేరుకుంటుంది. ప్రస్తుత దేశ రాష్ట్ర రాజకీయ పాలనల పరిస్థితులలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ బస్సు యాత్రను జయప్రదానికి సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గంలో భూపోరాట కేంద్రాలలో నాయకులు కదిలి శనివారం విస్తృతంగా ప్రచారం చేశారని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. జి కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో స్థానిక నాయకులు బూరు దావీదు, కె ఇశ్రాయేలు, లింగాల చింతయ్య, తిరుపతి జమలయ్య, షేక్ రాజాబుడే తదితరులు ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మైలవరం మండలం తోలుకోడు లో పి కోటేశ్వరరావు, కర్ర కాంతయ్య, దూరు బెంజిమెన్, జమలయ్య, ఎం వెంకటేశ్వరరావు తదితరులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు లో ఎం వెంకటేశ్వంరావు, రవి, నాగేశ్వరరావు, మార్తమ్మ, జమలయ్య, నరసింహారావు, ముత్తయ్య, తదితరుల నాయకత్వంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్డిగూడెం మండలం రాఘవపురం యాదవ్ పేటలో కట్ట సుబ్బారావు, తిరుపతిరావు, బజారు, అబ్బులయ్య, అర్ల సాంబశివరావు, తిరుపతిరావు తదితరులు నాయకత్వం వహించారు. ముదిరాజు పేటలో నమ్మిక శ్రీనివాసరావు, పిచ్చేశ్వరరావు, సురేంద్ర, ఆంజనేయులు, తిరుపతిరావు, నాగేశ్వరరావు తదితరులు నాయకత్వం హించారు. బూరగ గూడెంలో కవ్వూరి రవి, ప్రత్తిపాటి సుబ్బారావు, బాలస్వామి, వెంకటరత్నం, రత్తాలు, మాధవాచారి తదితరుల నాయకత్వంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగాపురంలో పోతురాజు సాంబయ్య, సోమయ్య, కాలంగి కృష్ణ, నరసింహ స్వామి, మధుసూదన్ రావు వెంకయ్య తదితరుల నాయకత్వంలో కార్యక్రమం నిర్వహించారు. సాయన్నపాలెంలో సిపిఐ మండల కార్యదర్శి అడపా సుబ్బారావు, చిన్న నరసింహం, రాఘవులు, రంగారావు, తిరుపతిరావు, తదితరులు నాయకత్వంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్డి కుంటలో పిల్లి వీరాస్వామి, దాసరి నందియా సురేంద్ర, నరసింహారావు, దాసు, దానియేలు తదితరుల నాయకత్వంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్డిగూడెంలో బీ చంటి నాగరాజు వీరయ్య వెంకటేశ్వరరావు, ఆమోసు బండపల్లి వందనం తదితరుల నాయకత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎ.కొండూరు: పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలను బీజేపీ సర్వ నాశనం చేసిందని, రాష్ట్రంలో జగన్ కూడా మోదీ కంటే తానెందులో తీసిపోనంటూ ప్రజల జీవితాలతో ఆటలాడుకొంటున్నారని సీపీఐ మండల కార్యదర్శి మేకల దేవిడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. సీపీఐ తలపెట్టిన..దేశాన్ని కాపాడండి -రాష్ట్రాన్ని రక్షించండి బస్ యాత్ర జయప్రదం చేయాలనీ కోరుతూ శనివారం కంభంపాడులో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పంబి మోహనరావు. బోడ రాములు. మేరుగు జయశ్రీ జంగా యువరాజు. జె. ప్రభాకర్. మల్లూరి పెదబాబు. పి నిరోషా. జీ నాగమణి. జి.జోజిబాబు ఎం. మోషే పాల్గొన్నారు.

నందిగామ: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అంటూ ఈనెల 17 తేదీన సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 24వ తేదీన విజయవాడ రామన్న సందర్భంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా 19 వార్డు గల హనుమంతుపాలెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, మండల కార్యదర్శి మన్నే హనుమంత రావు(అంజి), మంద పుల్లయ్య, వెంకటేశ్వర్లు, యాకోబు, దేవి, వెంకమ్మ, మరియమ్మ, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-నందిగామ: మునగచర్లలో "గడప గడపకు-మన ప్రభుత్వం" నిధులు రూ.8 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన రావు శనివారం శంకుస్థాపన చేశారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

NOTICE
BEFORE THE DISTRICT CONSUMERS DISPUTES REDRESSAL, COMMISSION-II, VIJAYAWADA, KRISHNA DISTRICT
P.P.No. 16/2023 In C.C.No. 105/2019

Between :
Ravi Gedela - D.Hr/ Complainant
And
1. The authorized signatory Suvarna Bhoomi Developers Mogalrajpuram, Vijayawada
2. **Govinda Rao,** Marketing Head, Suvarna Bhoomi Developers And constructions, near Gurudwara Visakhapa tnam-530 013
- J.Drs/ Opposite parties

To
1st J.Dr/1st opposite Party : The Authorized signatory, Suvarna Bhoomi Developers, Plot No.34, near Traffic Signal, Mogalrajpuram, Vijayawada.

The above named complainant filed the above petition against you under **S.27 of C.P. Act 1986** for your non compliance of the order dated **03- 04-2023.** The said case was posted to **25-09-2023** for your appearance. You have to attend **at 10-30 AM** on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.

(By Order of the Court)

Ch. Ajay Kumar, B.Com.,B.L, Advocate
Jadagamvari Street
Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444
Vijayawada
Dt.19-08-2023

ప్రకటన

నా క్లయింటు అయిన **రంగా వజ్ఝల రామకృష్ణ శర్మ తండ్రి చంద్రశేఖరరావు** గారి సంజాయిషీ ప్రకారము, యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు విజయవాడ ముత్యాలంపాడు వాస్తవ్యులయిన **1) వానపాల బసవరాజు గారి భార్య మధువల్లి** మరియు వారి కుమార్తె **వానపాల లావణ్య** గార్ల వద్ద నుంచి వారికి సంక్రమించిన షెడ్యూలు దాఖలా స్థలమును కొనుగోలు చేయ నిశ్చయించుకున్నాడు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపైనా ఏమైనా తాకట్టులు గాని, కోర్టు లావాదేవీలు గాని మరి ఏ యితరములేమైనా ఉన్న యెడల నాకు గాని నా క్లయింటుకు గాని ఈ ప్రకటన తేదీ నుంచి వారము రోజులలో తెలియజేయగలరు లేని యెడల షెడ్యూలు దాఖలా ఆస్తి నిర్వివాదమైన ఆస్తిగా భావించి నా క్లయింటు రిజిష్టరు చేయించుకొని దస్తావేజు పొందగలడు.

షెడ్యూలు: కృష్ణాజిల్లా విజయవాడ సబ్‌రిజిష్ట్రారు వారి యిలాకా విజయవాడ అర్బన్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా చేరిన విజయవాడ అర్బన్, సింగ్‌నగర్-1,W.B 43-6 సర్వే నెం : 4 ప్లాట్ నెం 81 హౌస్ నెం : 43-6/1-26 Sq Yds 223 చదరపు గజముల స్థలమునకు హద్దులు **ఉత్తరము :** ప్లాట్ నెం : 80 ప్రాపర్టీ ఆస్తి **దక్షిణము :** ప్లాట్ నెం : 82 ప్రాపర్టీ ఆస్తి **తూర్పు :** ప్లాట్ నెం : 66 ప్రాపర్టీ ఆస్తి **పడమర :** 40 SF రోడ్డు
పై హద్దుల మధ్య చదరపు చ॥గ గజములు 223 ఖాళీ నివేశన స్థలము, vecant site

నా క్లయింటు అడ్రసు
రంగా వజ్ఝల రామకృష్ణ శర్మ, తండ్రి చంద్రశేఖరరావు
డోర్ నెం : 43-106/1-58/1
వశిష్టా కాలనీ, సింగ్‌నగర్, ఎస్.వి.బి.ఎస్
వేమూరి రెసిడెన్సీ, విజయవాడ
సెల్ : 9866576181

M.MURALI KRISHNA, ADVOCATE
LOTUS LAND MARK
SECTOR-1. Road No .2
Suvarchala Heights-B2
Ayodhya nagar vijayawada -3
Cell : 9848173742

యువగళం పాదయాత్రకు పెనుగంచిప్రోలు నేతలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా. లోకేష్ బాబు " యువగళం " పాదయాత్ర శనివారం మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద కు చేరుకుంటున్న సందర్భంగా పెనుగంచిప్రోలు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు, నాయకులు, అభిమానులు, వెలసంఖ్యలో పాదయాత్రకు తరలివెళ్లారు. మాజీ ఎంపీపీ వేగినేటి గోపాలకృష్ణ మూర్తి. తిరుపతమ్మ వారి ఆలయ చైర్మన్లు లగడపాటి వెంకటేశ్వరరావు. కర్ల వెంకటనారాయణ, అత్తులూరి అచ్చుతరావు, మాజీ జెడ్పీటీసీ గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్‌బాబు, కొత్తపల్లి సతీష్ కుమార్, నల్లపునేని కొండ, చుంచు రమేష్.చింతా. బుల్లియ్య. ఉమ్మినేని. పుల్లారావు ఉన్నారు.

సృజనాత్మకత, పట్టుదల ఉంటే నైపుణ్యం రాణింపు

విశాలాంధ్ర-కంచికచర్ల: విద్యార్థులలో సృజనాత్మకత పట్టుదల నైపుణ్యం ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా రాణించగలరని ప్రముఖ వక్త రాజేష్ మూర్తి పేర్కొన్నారు. కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ విద్యార్థులకు శనివారం నిర్వహించిన సెమినార్ లో ప్రముఖ వక్త రాజేష్ మూర్తి పాల్గొని విద్యార్థులలో సృజనాత్మకత పట్టుదల నైపుణ్యం ఎంతో అవసరమని తెలిపారు. ఏదైనా సాధించగల సామర్థ్యం విద్యార్థి దశలోనే ఉంటుంద ని, దానిని సంపూర్ణంగా సద్వినియోగ పరుచుకొని తమ భవిష్యత్తుకు బాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పోటీ ప్రపంచంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు కోసం పరితపించాలని తెలిపారు. నైపుణ్యాల ను మెరుగుపరచుకొని వచ్చిన అవకాశాలను అంది పుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డి. పాండురంగారావు, మేనేజ్మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్, వివిధ విభాగ అధిపతులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ సాయి చైతన్య కుమార్, అనురాధ, సుబ్బారావు, డాక్టర్ జి. రాజేష్, డాక్టర్ శివారెడ్డి, అధ్యాపకులు, ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

మునిసిపల్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు శరాబంది మృతి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: మునిసిపల్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మాజీ అధ్యక్షులు శరాబంది శనివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. స్థానిక పురపాలక సంఘం శానిటరీ విభాగంలో పర్మినెంట్ వర్కర్‌గా 30 ఏళ్లకు పైగా పనిచేసారు. చాలా కాలంగా పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గా పని చేస్తున్న శరాబంది కార్మికులకు ఎంతో అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేసేవారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం మృతి చెందాడు. ఏఐటీయూసీ జగ్గయ్య పేట నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, మునిసిపల్ కార్మికులు వాసు, భాస్కర్, నాగేంద్ర బాబు పర్మినెంట్ వర్కర్స్, కాంట్రాక్టు కార్మికులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పులమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదర్సులు మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసదుల్లా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివ ప్రసాద్, మెటికల శ్రీనివాసరావు, భోగ్యం నాగులు, షేక్ జానీ తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

సీనియర్ ఫొటోగ్రాఫర్లకు ఉదయభాను సన్మానం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పట్టణంలో దశాబ్దాలుగా ఫోటోగ్రఫీ వృత్తిలో రాణిస్తున్న సీనియర్ ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్స్ అల్లి చంద్రశేఖర్, గార్లపాటి వాసుదేవ మూర్తి, రెబ్బ శ్రీనివాస్ రావులను ఉదయభాను చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి మెమొంటో అందజేశారు. స్థానిక ఫోటోగ్రాఫర్లు సత్యనారాయణ, కిషోర్, వీరబ్రహ్మం, ప్రభాకర్, నాని, లక్ష్మీనారాయణ, ప్రసాద్, వెంకీ, నాగేంద్ర, మహేష్, శేషు, రాంబాబు, గోపీ, నరేష్ పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-ఎ.కొండూరు: ఆదామా ఇండియా ఆధ్వర్యంలో తిరువూరు విజయవాడ జాతీయ రహదారి పక్కన శ్రీమన్నారాయణ ఎంటర్ప్రైజెస్ ప్రాంగణంలో రూ.5లక్షల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరో ప్లాంటును తహసీల్దార్ సీహెచ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. దీన్ని గ్రామస్తులు, రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. సౌత్ ఇండియా బిజినెస్ హెడ్ జి పాపు నాయుడు సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు జనరల్ మేనేజర్ హనుమంతరావు ఏజీఎం ఎం శ్రీనివాసరావు పిఆర్వో టీ శాంతి లత రీజనల్ మేనేజర్ పివీ చలపతిరావు పెద్ద తండా సర్పంచ్ ధారావతు లక్ష్మీ రంగారావు పర్వతనేని చంద్రమోహన రావు జరబల పెద్దబాబు ఎస్ రంగారావు కే మాధవరావు ఏ డి ఏ కెనడీ ఏవో టిప్పు సుల్తాన్ ఏ ఈ ఓ రామచంద్రరావు రైతులు పాల్గొన్నారు .

ఆకర్షణీమైన ఉద్యానవనం అంబేద్కర్ పార్క్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: నగరంలో మరో ఆకర్షణీయమైన ఉద్యానవనంగా అంబేద్కర్ పార్కు నిలుస్తుందని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నగర ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే అంబేద్కర్ పార్క్‌లో చివరిదశ పనులను పరిశీలించారు. పార్క్ ఆవరణలో కొత్తగా నిర్మించిన సైకిల్ ట్రాక్‌పై ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. అదనపు కమిషనర్ కేవీ సత్యవతి, ఎస్ఇ కే.రామమోహనరావు, ఏడీహెచ్.శ్రీనివాస్, వెంకటేశ్వరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల కౌన్సిల్ సమావేశాలకు ముమ్మర ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): ఈనెల 21,22 తేదీల్లో ఏపీఎన్జీఓ అసోసియేషన్ 21వ రాష్ట్ర మహాసభలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని రాష్ట్ర నలు మూలల నుండి వేలాదిగా ఉద్యోగులు తరలిరానున్నట్లు ఏపీఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కె. శివారెడ్డి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ సలహాదారుడు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ఏపిఎన్‌జివో అసోసియేషన్ నేతలు జి శ్రీనివాసరావు, సతీష్ కుమార్, ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి, ఎ.విద్యాసాగర్, ఉల్లి కృష్ణ, యండి ఇక్బాల్, దస్తగిరి రెడ్డి, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి జోష్... లోకేష్ పాదయాత్రకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-విజయవాడ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో నగరంలోని టీడీపీ శ్రేణుల్లో జోష్ పెంచింది. యువగళం యాత్ర శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోకి ప్రవేశించింది. ప్రకాశం బ్యారేజీ వద్ద జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. మూడు నియోజకవర్గాలకు చెందిన నాయకులతో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా నాయకులు కూడా యాత్రలో పాల్గొన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి వినాయకుడి గుడి, రైల్వేస్టేషన్, బీసెంట్ రోడ్డు, విజయాటాకీస్, చుట్టుగుంట, మెట్రో, మొగల్‌రాజపురం మీదుగా యాత్ర సాగింది. 188వ రోజు లోకేష్ 13.3 కిలోమీటర్లు నడిచారు. లోకేష్‌ను కలిసిన వారిలో ఎలక్ట్రికల్ వర్కర్లు, ఆటోవర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, విజయవాడ బుక్ పబ్లిషర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బ్రాహ్మణ సామాజికవర్గం ప్రతినిధులు, ఆర్ఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రైవేటు ఎలక్ట్రిక్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి తమగోడు విన్నవించుకున్నారు. సమస్యలు విన్న ఆయన తమ ప్రభుత్వం ఏర్పడగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఖరీఫ్ పంటలను ఇ-క్రాప్‌లో నమోదు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): ఖరీఫ్‌లో వరి పంటను ఇ-క్రాప్‌లో నమోదుకు అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఖరీఫ్‌లో పంట నమోదు, రైతుల నుండి ధాన్యం కొనుగోలు అంశాలపై శనివారం కలెక్టర్ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖాధికారులతో డీపీసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు లక్ష 13 వేల ఎకరాల్లో చేపట్టే వరి పంట నుంచి లక్ష 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగిందన్నారు. తిరువూరు, విజయవాడ రూరల్, జగ్గయ్యపేట మండలాల్లో రైతులు వరి పంటను చేపడుతున్నారని, జిల్లాలో 223 రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి రైతు తన పంటను ఇ-క్రాప్‌లో తప్పక నమోదు చేసుకునేలా చూడాలన్నారు. గత ఖరీఫ్ రబీ సీజన్‌లో రైతుల నుండి ధాన్యం కొనుగోలులో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలను చేపట్టి ధాన్యం కొనుగోలుకు అవసరమైన 3 లక్షల గోనె సంచులకు ప్రస్తుతం లక్ష 39 వేలు రైస్ మిల్లర్ల వద్ద సిద్ధంగా ఉన్నాయన్నారు. ధాన్యం సేకరణ జరగని జిల్లాల నుండి గోనె సంచులను సరఫరా చేసేలా ఆయా జిల్లా అధికారులను సంప్రదించాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని గోడౌన్‌లకు తరలించేందుకు కాంట్రాక్టర్లను ఏర్పాటు చేయటంతో పాటు ఇందుకు అవసరమైన టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ, హెల్పర్ పోస్టులను సెప్టెంబర్ 10లోగా భర్తీ చేయాలని పౌరసరఫరాల శాఖాధికారులను ఆదేశించారు.

విశాలాంధ్ర ఎన్‌టీఆర్ జిల్లా

విస్సన్నపేటలో తాగునీరు కలుషితం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో రక్షిత నీటి పథకం కుళాయిల నుంచి కలుషిత నీరు సరఫరా కావటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సత్తుపల్లి రోడ్డులోని రక్షిత పథకం నుంచి రక్షిత నీటిని ప్రతి రోజు ఉదయం సమయంలో నూజివీడు రోడ్డు, ప్రధాన రహదారి, ప్రభుత్వా సుపత్రి రహదారులకు పంపిణీ చేస్తున్నారు. ఒకే పైపులైన్ ద్వారా ఈ నీరంతా గాంధీబొమ్మ కూడలికి చేరుకుని, అక్కడి నుంచి వివిధ మార్గాల్లో గ్రామంలోని పలు ప్రాంతాలకు పంపిణీ జరుగుతోంది. ఈ క్రమంలో గత కొద్దిరోజులుగా నీరు కుళాయిల నుంచి బురదమయంగా, నల్లగా మారి వస్తున్న విషయాన్ని గ్రామస్తులు గుర్తించి, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయగా, మరికొందరు సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి, పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై సర్పంచి నాగమల్లేశ్వరిని విచారించగా, ఫిర్యాదులు అందినమాట వాస్తవమేనన్నారు. వెంటనే నీరు ఏ ప్రాంతంలో కలుషితమవుతోందనే విషయాన్ని విచారించి, సంబంధిత పైపులైన్ తొలగించి, కొత్తది ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు.

రైల్వేస్టేషన్‌లో తప్పిపోయిన మహిళ

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): రైల్వేస్టేషన్‌లో తన భార్య తప్పిపోయిందని ఒక వ్యక్తి శనివారం రైల్వేపోలీసులకు పిర్యాదు చేసినట్లు రైల్వే సిఐ పి.శ్రీనివాసరావు తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం బెంగళూర్‌కు చెందిన ఎమ్.డి. ఫయాజ్ ఈనెల 14న తన భార్య ఫర్హానా (52)తో కలసి రైలు నెం 06509 హంసఫర్ ఎక్స్‌ప్రెస్‌ల6 బి-5 కోచ్‌లో 1,4 బెర్త్‌లో దానాపూర్ వెళ్ళటానికి బయలుదేరారు. రైలు 15వ తేదీన ఉదయం 4.30 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్‌కు చెరుకుంది. ఆ సమయంలో భర్త వాష్‌రూమ్‌కు వెళ్ళాడు.ఇంతలో భార్య ఆహారం కోసం రైలు దిగింది. రైలు బయలుదేరిన అమె కనిపించలేదు.అయితే తన భార్య మానసిక వ్యాధితో బాధపడుతుందని తెలిపారు. తమకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: ప్రపంచ ఫోటో గ్రాఫర్ల దినోత్సవాన్ని ఇబ్రహీంపట్నంలో ది యువత ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీం పట్నంలోని పవిత్ర సంగమం వద్ద శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాక్వెస్ మండే డాకూర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి పంచి పెట్టారు. తదనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ అభినందన స్టూడియో ఓనర్ మల్లెం కృష్ణారావు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరూ సోదరులుగా మెలుగుతూ అదునాతన టెక్నాలజీని ఉపయోగించుకుని వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని, ప్రతి వ్యక్తి తను చేసే వ్యాపారంలో లాభాపేక్షతోపాటు సేవాభావం ను కూడా కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవ స్టూడియో ఫోటోగ్రాఫర్ రాంబాబు, సాయిరాం స్టూడియో ఫోటోగ్రాఫర్ వి ఈశ్వర చారి, నరసింహారావు, సోమేశ్, నరేంద్ర, పెదబాబు, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ: 77వ స్వాతంత్ర్య సంబరాలను పురస్కరిం చుకుని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ తమ గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుందని సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబ్జీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదిన కృష్ణాజిల్లా పూర్వ కలెక్టర్ ఏ.మహమ్మద్ ఇంతియాజ్ ప్రారంభించిన ఈ ప్రదర్శన ఈ నెల 22వ తేది వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో అనేక విషయాలపై ఇంగ్లీష్, తెలుగు భాషల్లో వేలాది పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. పుస్తక కొనుగోలుపై 10శాతం తగ్గింపు ఇస్తున్నట్లు వివరించారు.

శంకర్ దయాళ్ శర్మకు ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ: విద్యావంతుడు, వేద పండితుడు రాజకీయ పదవులకు వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొనియాడారు. ఏపీసీసీ, విజయవాడ నగర కాంగ్రెస్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో శంకర్ దయాళ్ శర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నగర్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వి. గురునాథ, జంధ్యాల శాస్త్రి, పి.వై. కిరణ్, ఏసుదాసు, అన్సారి, బేక్, ఎం.డి. గౌస్, నాగూర్, ప్రవీణ్ లతో పాటు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: స్థానిక ముక్త్యాల రోడ్డులోని డంపింగ్ యార్డులో చెత్త నుండి ఎరువును తయారు చేయుటకు నూతన భవన నిర్మాణమునకు అవసరమైన స్థలమును మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సంభంధిత శాఖల అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. డంపింగ్ యార్డులో పట్టణంలోని ఇళ్లలో సెప్టిక్ ట్యాంకులు నిండితే ప్రైవేట్ ట్యాంకర్లు వచ్చి వ్యర్థాలను శివారు ప్రాంతాల్లో పారవేయడం, గుంత తీసి పూడ్చడం జరుగుతున్నదని, దీంతో వాయు, నీటి, భూ కాలుష్యంతో పర్యావరణానికి విఘాతం కలిగి, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఏర్పడుతుందని రాఘవేంద్ర తెలిపారు. వాటికి స్వస్తి పలకడం కోసం పర్యావరణ పరిరక్షణకు కోసం డంపింగ్ యార్డు నందు వ్యర్థాలను శుద్ధి చేసి సేంద్రియ ఎరువు తయారు చేయాలని పొలములకు, తోటలకు ఎరువును తయారు చేయుటకు స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ జగ్గయ్యపేట వారి రూ.1.5 కోట్ల నిధులతో సహకరముతో జి. టెక్ హైదరాబాద్ వారి ద్వారా డంపింగ్ యార్డు నందు భవనమును నిర్మాణము చేయుటకు స్థలమును పరిశీలన చేసామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ చందవోలు మల్లేశ్వరరావు, డి.ఈ. శివ కోటేశ్వరరావు, కౌన్సిలర్ పందుల రోశయ్య, వైయస్ఆర్ సిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, కాశీ కిశోర్ మరియు కాంట్రాక్టర్ జి. టెక్ తదితరులు పాల్గొన్నారు.

గండిగుంట టీడీపీ, కంకిపాడు వైసీపీ కైవసం

విశాలాంధ్ర-ఉయ్యూరు: ఉయ్యూరు రూరల్ మండలంలోని గండిగుంట లో 10వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో టీడిపి అభ్యర్థి వీరంకి పాండురంగారావు 31 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అలాగే మండల కేంద్రమైన కంకిపాడు 9వ వార్డు లో... వైసీపీ అభ్యర్థి మలబంటి దుర్గాప్రసాద్ 24ఓట్ల మెజార్టీతో.... జనసేన, టీడీపీ అభ్యర్థులపై హొరాహొరి పోరులో విజయం సాధించారు. స్థానిక ఎమ్మెల్యే సారథి కూడా ఈవార్డును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో గెలుపు రసవత్తరమైంది.